## 50

# మన సంకటములకు దేవుని నిందించుట

## (16:9-21)

“తన తోక తన్ను వెంబడించినదానికంటె ఎక్కువ దూరం ఒక పక్షి ఎగురలేదు”[1] అనే ఒక చైనా దేశపు సామెత ఉంది. అంటే, తన క్రియల యొక్క పర్యవసానాలను లేక ఫలితాలను ఎవడును తప్పించుకొనజాలడు. ఈ వాస్తవం ప్రత్యేకించి పాపం విషయంలో నిజమైయుంది: “మీ పాపము మిమ్మును పట్టుకొనును అని తెలిసికొనుడి” (సంఖ్యాకాండము 32:23). పాపము యొక్క (భయంకరమైన) విపత్కరమైన ఫలితాలను ఈ యేడు ఉగ్రత పాత్రలు చిత్రిస్తున్నాయి. మొదటి నాల్గు పాత్రలను మన మొదటి పాఠంలో చర్చించాం; ఇందులోను ఈ తరువాతను వచ్చే పాఠాలలో చివరి మూడింటిని మనం పరీక్షించబోతాం.

నాల్గవ పాత్ర పోయబడినప్పుడు, అవిశ్వాసులు “యీ తెగుళ్లమీద అధికారముగల దేవుని నామమును దూషించిరి గాని, ఆయనను మహిమపరచునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు” (9బి వ.). ఈ స్టడీలో, అయిదవ పాత్ర పోయబడినప్పుడు, వచ్చే ఫలితం అదే: “తమకు కలిగిన వేదనలను బట్టియు పుండ్లను బట్టియు పరలోకమందున్న దేవుని దూషించిరి గాని తమ క్రియలను మాని మారుమనస్సు పొందినవారు కారు” (11 వ.). చివరి పాత్రకు వచ్చే స్పందన కూడా ఆలాటిదే: “మనుష్యులు ఆ దెబ్బను బట్టి దేవుని దూషించిరి” (21బి వ.). ప్రకటనలో మరొక చోట, మృగము మాత్రమే దేవుని దూషించినట్టుంది (13:1, 5, 6; 17:3). అవిశ్వాసులు సహితం దేవుని దూషించిరనడంలో, వీరు ఎంతవరకు తమ యజమానుని స్వభావాన్ని పుణికి పుచ్చుకున్నారో కనుపరచబడింది.

దేవుని దూషించడమంటే అర్థమేమి? “దూషణ” అంటే గ్రీకులో “మాట్లాడి గాయపరచడం” అని అర్థమిస్తుంది.[2] దేవుని దూషించడమంటే, దేవునికి విరోధంగా మాట్లాడడం, ఆయన పనిని, అది నిలిచియున్న దానినంతటిని నాశనం చేసే ప్రయత్నానికి అది నిలిచియుంది. “దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోకనివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను” (13:6). సంఘమును గూర్చి అపహాస్యకరమైన ప్రతిపాదనలను వ్యాపింపజేస్తున్నట్టు అది సూచిస్తుందని అనుకున్నాం.

మృగము యొక్క అనుచరులు చేసిన దూషణయు అట్టిదే: “దేవుని నామమును దూషించిరి” అని 9వ వచనం అంటుంది; వారు మృగము యొక్క మాన హాని

కలిగించేదాన్ని దాదాపు అనుకరించియుండవచ్చు. దీనికితోడు, వారి దూషణకు విశేషమైన కోణముంది: తమ సంకటములకు వారు దేవుని నిందించినట్టున్నారు. వారు తమ నవయుగపు సహ విశ్వాసులుగా ఏ మాత్రమున్నా, వారు దేవుని విషయమై చేసే విమర్శ యిలా ఉంటుంది: "దేవుడు అన్యాయస్థుడు, మనం ఆలాటి కష్టానికి పాత్రులం కాము!" "క్రైస్తవులు దేవుని ప్రేమయైయున్నాడంటారు; అప్పుడు, యిది ప్రేమయైయుంటే, దానిలో నాకు ఏ భాగము అక్కరలేదు!" తమ క్రియలకు వారు "న్యాయమైన ప్రతిఫలం" పొందుతున్నా, దేవునే దానికి బాధ్యుడని వారు ఎంచుతారు (హెబ్రీయులకు 2:2).

కాలారంభమునుండి, తమ బాధలకు నరుడు యితరులను నిందింప ప్రయత్నించాడు: తన పాపమునకు ఆదాము హవ్వను నిందించాడు, హవ్వ సర్పాన్ని నిందించింది (ఆదికాండము 3:12, 13). బంగారు దూడతో అహరోను పట్టుబడినప్పుడు, అతడు ప్రజలను నిందించాడు (నిర్గమకాండము 32:22, 23). ఇశ్రాయేలీయులకు వర్షం లేకపోయినప్పుడు, అహాబు ప్రవక్తయైన ఏలీయాను నిందించాడు (1 రాజులు 18:17). వివాహితులైన జంటలకు సలహాలు యిచ్చేటప్పుడు, ఈలాటి విషయాలు మాటిమాటికి ఎదురౌతాయి. కోపం వచ్చిన భర్త కిటికీ అద్దం గుండా గుద్ది, రక్తం కారుతున్న తన ముంజేతిని ఎత్తి పట్టి, "నీవు నాచేత ఏమి చేయించావో చూడు" అని తన భార్యతో అంటాడు!

నేడు, జనులు ఎదుర్కొనే సమస్యలకు తమ్మును తప్ప ప్రతిదాన్ని, అది దేనినైనా, తమ తల్లిదండ్రులను, పాఠశాలలను, సంఘాలను, ప్రభుత్వాన్ని, సహజమైన సమాజాన్ని కడకు దేవుని సహితం నిందింపక మానరు.[3] అయినా, మన క్రియలకు మనమే బాధ్యులమని బైబిలు బోధిస్తుంది: "పాపముచేయువాడే మరణమునొందును; తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును" (యెహెజ్కేలు 18:20).

యిర్మీయా 25:14లో దేవుని ప్రతిపాదన యొక్క నిజాయితీని చివరి మూడు పాత్రలు ఉదహరిస్తున్నాయి: "వారి క్రియలనుబట్టియు వారి చేతి కార్యములనుబట్టియు వారికి ప్రతికారముచేయుదును" దేవుని తీర్పులను అంగీకరించడానికి అనేకులు యిష్టపడని స్థితిని గూడా పాత్రలు నొక్కి చెప్పుతున్నాయి. వారి అసంతోషకరమైన ఉదాహరణనుండి మనం పాఠం నేర్చుకోవచ్చు; మన క్రియలకు మనము బాధ్యతను స్వీకరించవచ్చు. ఒకనాడు, "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

## వేదన నిమిత్తము దేవుని నిందించుట (16:10, 11)

"ప్రకటనలోని కొన్ని దర్శనాలు అయిదవ పాత్రకంటె ఎక్కువ భయభక్తి భావనను రేకెత్తిస్తున్నాయి" అని Michael Wilcock ఒప్పింపబడ్డాడు.[4] ఈ పాత్రను గూర్చి లేఖనంలో యిలా ఆరంభమౌతుంది, "అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా,[5] దాని రాజ్యము చీకటి కమ్మెను" (10ఎ వ.). (పేజీ 141 చూడు.)

అయిదవ దూత బూర ఊదినప్పుడు, మనుష్యులను బాధించడానికి అగాధమునుండి దయ్యపు సంబంధమైన మిడతలు మూగాయి. వ్యక్తిమీద పాపము యొక్క ప్రభావాన్ని అది సూచిస్తున్నట్టు మనం అనుకున్నాం. అందులో మనస్సాక్షి యొక్క దోషారోపణ, వేదన చేర్చబడిందనుకున్నాం.[6] పాపము యొక్క ఫలితం నైతిక క్షీణత.[7] అయిదవ పాత్ర కూడా పాపము యొక్క వేదనకరమైన ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది, అయితే ప్రత్యేకించి వ్యక్తులు కాదు గాని, పూర్తి లోకం యొక్క విధానమే బాధింపబడుతుంది. ఈ పాత్ర "క్రూరమృగము యొక్క సింహాసనము మీదను" మరియు "దాని రాజ్యము మీదను" కుమ్మరించబడింది.

13వ అధ్యాయంలో ఘటసర్పము తన సింహాసనాన్ని క్రూరమృగానికిచ్చింది (13:2). మృగానికి రాజ్యముందని అందు గుప్తం చేయబడింది: "ఈ లోక రాజ్యము" అని గతంలో పిలువబడిన పరిధిని (11:15) వాడు ఏలాడు. యోహాను కాలంలో క్రూరమృగము రోమా సామ్రాజ్యానికి గురుతుగా ఉన్నట్టు మనం ప్రతిపాదించాం, డొమిషియన్ చక్రవర్తి ఆధ్వర్యంలో అది నడిపింపబడింది. అందునుబట్టి, "సింహాసనము," "రాజ్యము" అనే మాటలు తగినవిగా ఉన్నాయి: రోములోని తన సింహాసనమునుండి లోకమంతటిలో వ్యాపించిన రాజ్యాన్ని డొమిషియన్ ఏలుబడి చేశాడు.

దాని తరువాత వచ్చిన రోమా సామ్రాజ్య చరిత్ర వెలుగులో కూడా అయిదవ పాత్ర యొక్క చర్య తగినదైయుంటుంది. చివరి తెగులుకు ముందు తెగులు కాలంలో ఐగుప్తు భూ భాగమంతయు చీకటి మయమైయుంది (నిర్గమకాండము 10:21–29),[8] చురుకుదనం ఆగిపోవచ్చింది (నిర్గమకాండము 10:23).[9] ఆలాగే మృగము యొక్క సింహాసనంమీదను, రాజ్యంమీదను కమ్మిన అంధకారం సామ్రాజ్యం యొక్క కార్యకలాపాలు భంగం చేయబడడానికి గురుతైయుండవచ్చు.[10]

ఈ చీకటికి సంబంధించి సాధారణమైన వర్తింపు కూడ చేసికోవచ్చు: పాపంలో మగ్గిపోతున్నవారి మనస్సుల్లోను, హృదయాల్లోను వ్యాపించియున్న అంధకారానికి అది సింబల్‌గా ఉండవచ్చు.[11] "తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి'' అని ప్రభువైన యేసు అన్నారు (యోహాను 3:19). సాతాను రాజ్యం "అంధకార సంబంధమైన అధికారమని" వర్ణింపబడింది (కొలస్సయులకు 1:13; అపొస్తలుల కార్యములు 26:18 కూడ చూడు). మనం క్రైస్తవులమైనప్పుడు, దేవుడు "చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి" మనలను పిలిచాడు (1 పేతురు 2:9).

చిట్ట చివరిగా, తీర్పు జరిగిన తరువాత, "నశించిన స్థితిలో నిలిచియున్నవారు" వెలుపట చీకటిలోనికి త్రోసివేయబడతారని అయిదవ పాత్ర మనకు గుర్తు చేస్తుంది (మత్తయి 22:13) – వెలుగైయున్న దేవుని సముఖమునుండి పారద్రోలబడినవారై (2 థెస్సలొనీకయులకు 1:9; 1 యోహాను 1:5) – "కటిక చీకటిగల బిలములోనికి," "గాఢాంధకారములోనికి" (2 పేతురు 2:4, 17), "అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నుండును" (మత్తయి 22:13).

దేవుని తీర్పు యొక్క తగిన తనాన్ని గుర్తించు: "నీవు చీకటిని ప్రేమించావు గనుక చీకటియే నీకు ప్రసాదించబడుతుంది – చీకటి నిన్ను కప్పి, గుడ్డితనం కలిగించి, ఉక్కిరి

బిక్కిరి చేస్తుంది – ఆ చీకటి నిరంతరం ఉండబోతుంది!" అని ఆయన భక్తిహీనునికి చెప్పినట్టుంది.

మృగము యొక్క రాజ్యంలో ఉన్నవారిని అంధకారం ఎలా బాధిస్తుంది? "మనుష్యులు తమకు కలిగిన వేదననుబట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి" (10బి వ.). ఆ వేదన అంధకారపు నేరైన ప్రతిఫలమైయుండవచ్చు (వారి నాయకులు నిష్ఫలులుగా చేయబడ్డారని ఎరిగిన వేదన కావచ్చు). మొదటి నాలుగు పాత్రలనుండి, మొదటి పాత్రవలన కలిగిన పుండ్లతో కూడ ఈ చీకటి వేదనను అధికం చేసియుండవచ్చు (2, 11 వచనాలు). నేను ఎల్లప్పుడు మధ్యరాత్రులందు ఎక్కువ కీడు పొందుతాను.

"వారు తమ నాలుకలు కరచుకొనుచుండిరి"[12] అనే మాటలు నాకు ఆశ్చర్యం కలిగించాయి. ఈ మాటలు క్రొత్త నిబంధనలో మరెక్కడను కన్పించవు. ఈ ప్రయోగం యిప్పుడు వాడుకలో లేకుండ పోయి ఉండవచ్చు. అక్షరార్థంగా తన నాలుకను కరచుకొన్నవానిని నేను చూచిన ఒకేసారి మూర్ఛవచ్చినవానిని చూచినప్పుడు, అలా మూర్ఛవచ్చినప్పుడు, వాని దవడలకు మధ్య ఏదైనా నెట్టవలసియుంటుంది, లేకుంటే వాడు తన నాలుకను గాయపరచుకుంటాడు, దాన్ని కొరికివేసికొనే అపాయం కూడ ఉంటుంది. ఎందుకంటె, మూర్ఛవచ్చినవాడి చర్యలు వాని స్వాధీనం తప్పుతాయి. "తమకు కలిగిన వేదననుబట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి" అని 10వ వచనంలో వ్యక్తపరచబడిన సంగతి, బాధతో వారు "మతి తప్పిన మనుష్యులుగా" ఉన్నట్టు సూచిస్తుంది. ఏమైనా, ఆ బాధ సహించలేనిది అన్నట్టు కన్పిస్తుంది!

ఆ చీకటివలన కలిగిన అతి ప్రాముఖ్యమైన ఫలితం ఏమంటే మృగము యొక్క రాజ్యంలో ఉన్నవారు "తమకు కలిగిన వేదనలను బట్టియు, పుండ్లను బట్టియు[13] పరలోకమందున్న దేవుని దూషించిరి గాని తమ క్రియలను మాని మారుమనస్సు పొందినవారు కారు" (11 వ.). వారు అంధకారాన్నే కోరుకున్నారు, అయినా దానిని బట్టి కూడ వారు దేవుని శపించారు. ఒక చిత్రం నాకు జ్ఞాపకం వస్తుంది: ఒక సంచితో ఒక మనిషి తన తలను కప్పుకున్నాడు. అతడు ఎటుపోయినా, ఏదో ఒకటి అతన్ని తట్టుకొంటుంది లేక కొట్టుకొంటుంది. చివరికి, అతడు గాయపరచబడ్డాడు, రక్తం కారుతుంది. కోపగించుకొని పిడికిలిని దేవునివైపు ఎత్తి, "దేవుడా, ఎందుకు నన్ను చూడలేకుండ చేశావు? ఎందుకు నా జీవితాన్ని వేదనతో నింపుతున్నావు?" అని అతడు రంకెవేశాడు.

చీకటిలోను, వేదనలోను మనలను మనం కనుగొన్నప్పుడు, దేవుని నిందించకుండ ఉందాం. పైగా, "నేను లోకమునకు వెలుగును" అని చెప్పుకొన్న ఆయన యొద్దకు చేరుకుందాం (యోహాను 8:12).

## సమస్యలకొరకు దేవుని నిందించుట (16:12-17)

"ఆరవ దూత తన పాత్రను యూఫ్రటీసు అను మహానదిమీద కుమ్మరింపగా తూర్పునుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు యెండి పోయెను"[14] (12 వ.). (పేజీ 142 చూడు.)

ఆరవ *బూర* ఊదినప్పుడు, యూఫ్రటీసు వద్ద బంధింపబడిన నలుగురు దూతలు విడిపింపబడినవారై, మహా గొప్ప సైన్యంగా మారిపోయారు (9:13-19).[15] ఆ బూరను గూర్చి మనం చదివినప్పుడు, రోముకును దాని తూర్పునున్న శత్రువులకును యూఫ్రటీసు సహజమైన అడ్డుకట్టగా ఉండినట్టు గుర్తించాం.[16] ఈ ఆరవ పాత్రలో కూడ అదే భావన నిలుపబడింది: యూఫ్రటీసు ఎండిపోయిందంటే, అడ్డు తొలిగించబడిందని భావం. ఈ విధంగా "తూర్పునుండి రాజులు"[17] రావడానికి మార్గం సరాళం చేయబడింది. జయించు తమ సైన్యంతో వరదవలె పొర్లి రానున్నారు. రోము పతనంలో ఒక విశేషం వెలుపటినుండి వచ్చిన దండయాత్ర అని మనం తిరిగి జ్ఞాపకం చేయబడుతున్నాం.

ఏదియెలాగున్నా, రోమా సామ్రాజ్య పతనానికి ఆరవ బూరను మనం వర్తింప జేయవలసి ఉంటుంది. తన చిత్తం జరిగించడానికి తమ్మును తాము అప్పగించుకున్నవారి చుట్టు నిరంతరం కంచె వేయడానికి దేవుడు వాగ్దానం చేశాడు: "సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు" (1 కొరింథీయులకు 10:13). భక్తిహీనులకు ఆలాటి వాగ్దానమేమియు లేదు. ఒక మనిషి దేవుని వ్యతిరేకించినప్పుడు, ఆ కంచె తీసివేయబడుతుంది - ప్రతిఫలము విపత్కరంగా ఉంటుంది.[18]

అయిదవ పాత్ర తరువాత, మనుష్యుల ప్రతి స్పందనను మనం చూచాం. ఇప్పుడు, ఆరవ పాత్ర తరువాత, అపవాది యొక్కయు, వాని వర్గీయుల యొక్కయు స్పందనను మనం చూస్తాం:

> మరియు ఆ ఘటసర్పము నోటనుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ ప్రవక్త నోటనుండియు[19] కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు[20] బయలువెడలగా చూచితిని. అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే; అవి సర్వాధికారియైన దేవుని మహా దినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్లి, హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోనను, చోటుకు వారిని పోగుచేసెను (13-15 వచనాలు). (పేజీ 155 చూడు.)

సాతాను యొక్క "పన్నాగపు గదిలోనుండి తిరుగు దాడిని"[21] ఈ వచనాలు సూచిస్తున్నాయి. అపవాది ఎన్నడూ దేవుని తీర్పులను అంగీకరించడు; "అగ్ని గంధకములుగల గుండములో" పడవేయబడువరకు వాడు తిరుగుబాటు చేస్తూనే ఉంటాడు (20:10).

"హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోను అని పిలువబడే స్థలం" ఈ లేఖన భాగం పరిచయం చేస్తుంది (15 వ.). గతంలో, "666" అనే సంఖ్య వద్ద కొంత ఎక్కువ సమయం తీసికొన్నాం. దానిచుట్టు నిర్మింపబడిన వేరే ఆలోచనలను కొంత పరిశీలన చేశాం. "666"తో ప్రతిపాదింపబడిన అసంబద్ధమైన ప్రతి ఆలోచనకు, హార్‌మెగిద్దోనుకు సంబంధించి ఒక డజను భావాలు చెప్పబడ్డాయి.

"హార్‌మెగిద్దోను యుద్ధం" "చివరి మహా సంగ్రామము" అనే భావన మనుష్యుల మనస్సుల్లో ఎంతగా నాటుకు పోయిందంటే,[22] 12నుండి 16 వచనాలవరకు ఒక ప్రత్యేకమైన పాఠమే చదువవలసి వస్తుంది. అయినప్పటికి, 16వ అధ్యాయానికి సంబంధించి యిక్కడ ఈ వచనాలమీద కొన్ని కామెంట్లు చేయడం అవసరమైయుంటుంది.

దేవుని శత్రువులు ఆయనను ఎదుర్కొనడానికి తమ సైన్యాలను సమకూర్చు కొంటున్నారు. దేవుని సంకల్పమంతటితో వారు చేసేది అతికిపోతుందన్న సంగతిని వారు గ్రహించినవారు కారు. “సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు తమ బలగాలను సమకూర్చుతున్నారని” మనం చెప్పబడినప్పుడు యిది మొదట విదితమైయుంది (14బి వ.). అది వారి యుద్ధముగా వారు భావించారు. కాని వాస్తవానికి అది దేవుని యుద్ధం - ఆయన ఆ సమయాన్ని తన స్వాధీనంలో ఉంచుకున్నాడు. “దేవుని దినము” అనేది ఆయన తీర్పు తీర్చడానికి వచ్చే దినం (2 పేతురు 3:12).[23]

**స్థలము-కానిది**

వారు చేసిన యావత్తు దేవుని స్వాధీనంలో ఉందనడానికి వారు తమ బలగాలను సమకూర్చిన చోటు అనేది రెండవ పాయింటు: “హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోనను చోటికి వారిని పోగుచేసెను” (15 వ.). “హార్‌మెగిద్దోను” అంటే “మెగిద్దో పర్వతమని” ఎక్కువ మంది పండితులు అంగీకరిస్తారు. “ఎలాగైనా, యిందులో ఉండే కష్టమేమంటే,” Bruce Metzger అన్నట్టు “ ‘మెగిద్దో అనే పర్వతం’ లేదు.”[24] మెగిద్దోను గూర్చి పాత నిబంధన ఎక్కువగా చెప్తుతుంది కాని మెగిద్దో పర్వతాన్ని గూర్చి మాత్రం ఏమీ చెప్పడం లేదు. పాలస్తీనాలో “మెగిద్దో పర్వతం” అని భావింపబడేది ఏదైనా ఉన్నట్టు చూప తంటాలు పడతారు, గాని ఆలాటి చోటు ఏదీ లేదు.

భూగోళంమీద “మెగిద్దో పర్వతమని” పిలువబడే ఏ చోటు లేదనే వాస్తవం, పరిశుద్ధాత్మ ఆ పదం ఉపయోగించడంలో ఉన్న ఉద్దేశాన్ని గ్రహించడానికి మనకు చిన్న చిట్కా యివ్వలేదా? యోహాను భౌగోళిక స్థలాన్ని గూర్చి వ్రాయడం లేదు, భావాన్ని (భావనను) గూర్చి వ్రాస్తున్నాడు. “మల్పు” అనే ఐడియా (ఆలోచన)ను గుర్తుంచుకో: పాత నిబంధన వాక్కులను ప్రకటనలో పరిశుద్ధాత్మ ఉపయోగించినప్పుడు, మార్చుతాడు (దానికి ఒక “మల్పు” తిప్పుతాడు), పాత నిబంధన చెప్పిన సంగతి యిక్కడ పలకడం లేదని, దానికి సంబంధించిన భావనను తెలుపుతున్నట్టు మనకు ఎరుక చేస్తాడు.

మల్పుతో మెగిద్దోనుండి మనం ఏ భావనను పొందగలము? ప్రాముఖ్యమైన యుద్ధాలు జరిగిన చోటుగా మెగిద్దో పేరుపొందింది. అందులో ప్రత్యేకించి, ఆ స్థలంలో *దేవుని చిత్తమును జరిగించినవారు జయించారు, దేవుని చిత్తానికి భిన్నంగా ఉన్నవారు ఓడిపోయారు.* (ఈ ప్రతిపాదనను మరల చదువు; నీ మనస్సులో నాటనిమ్ము.) 15వ వచనంతో దానికున్న ప్రాధాన్యతను ఆలోచించు: “హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను.” *జయించడానికి వాటికి సాధ్యపడని (అసాధ్యమైన)* చోటుకు ఆ కప్పలు తమ సైన్యాన్ని సమకూర్చాయి - ఆదినుండి వారు నాశనమయ్యింది అక్కడే!

**సంభవం-కానిది**

ఈ సెట్టింగ్ (ఏర్పాటు) స్థలం-కానిది మాత్రమే కాదు; ఈ సందర్భం సంభవం-కానిది. యుద్ధమే లేదు. దుష్ట సైన్యము సమకూడిన తోడనే “ఏడవ దూత తన పాత్రను

వాయుమండలముమీద కుమ్మరింపగా–సమాప్తమైనదని చెప్పుచున్న యొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న సింహాసనమునుండి వచ్చెను" (17 వ.). ఏ తుపాకీలు కాల్చలేదు; అణుబాంబులు పేలలేదు. అది "సమాప్తమైనదని" దేవుడు అన్నాడు, అది ముగిసిపోయింది.

*"ఆర్మగెద్దోను యుద్ధం"* బైబిలుకు *తెలియదు!* దేవుని సంకల్పాన్ని ఆయన ఉద్దేశాలను పాడు చేయాలనే ఉద్దేశంతో అపవాది కొనసాగించిన, కొనసాగిస్తున్న ప్రయాసలకు 13నుండి 16 వచనాలు సింబాలిక్‌గా ఉన్నాయి – ఆ ప్రయాసలు నాశనమవ్వడానికే నియమించబడ్డాయి.

13నుండి 16 వచనాలను మనం విడిచిపోకముందు మరో విషయాన్ని నొక్కి చెప్పుదాం: కప్పల సైన్యంలో చేర్చబడే ప్రయత్నానికి మధ్యలో, (అంతరాయంలో ఒక అంతరాయం) ఒక కామెంట్‌తో దేవుడు అంతరాయం కలిగించాడు: "('ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను;[25] తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడుకొనువాడు[26] ధన్యుడు'[27])" (16 వ.).

13, 14 మరియు 16 వచనాల్లోని తలంపు యొక్క ప్రవాహానికి యిది అంతరాయం కలిగిస్తున్నందున, లిబరల్ వ్యాఖ్యానకర్తలు[28] – ఈ వచనం "తప్పు స్థలంలో" ఉందని కంప్లెయింట్ (ఫిర్యాదు) చేస్తారు. లేఖనంలో ఆ వచన స్థానాన్ని మార్చుతారు లేదా దాన్ని తొలిగించ ప్రయత్నిస్తారు. ఏదియెలాగున్నా, తానెక్కడ కోరుకున్నాడో పరిశుద్ధాత్మ దాన్ని అక్కడే ఉంచాడు. అది అక్కడ బహు చక్కగ అమర్చబడింది. దీన్ని ఆలోచించు: దుష్ట శక్తులన్నీ ఒక చోటికి సమకూర్చబడే భావన (13, 14 వచనాలు) యోహాను పాఠకులను కలవరపరచియుండేదే. వారికి అభయమియ్యడానికి ప్రభువైన యేసు కొంచెం ఆగి, తమ శత్రువులను నాశనం చేయడానికి ఆయన వస్తున్న సంగతి వారికి తెలియపరచగోరారు.[29] ఆపరేషన్ చేయడానికి సంబంధించి ఏమి ఎదురు చూడాలో నేను నా కుమార్తెలలో ఒకరికి వివరించిన సందర్భం జ్ఞాపకం వస్తుంది. ఆమె నెమ్మది లేనట్టు కన్పించినప్పుడు, ఆ కాలమంతటిలో నేను ఆమెయొద్దనే ఉంటానని అభయమిచ్చాను. అప్పుడు నా వివరణను నేను ముగించా.

సమస్య పరిష్కారానికి తాను ఏమి చేస్తారో ప్రభువైన యేసు ఊరకే చెప్పలేదు. తన అనుచరులు కూడ ఏమి చేస్తూ ఉండాలో ఆ సంగతియు ఆయన తెలియజేశారు: (1) వారు ఆత్మసంబంధంగా మేల్కొనవలసియుంది, మరియు (2) ఆత్మసంబంధంగా వస్త్రాలు ధరించినవారుగా కన్పించాలి. ఏడు సంఘాలకు పంపిన ఉత్తరాల్లో కూడ ఈలాటి సవాలులు యివ్వబడ్డాయి: సార్దీసులో ఉన్న సంఘానికి ప్రభువైన యేసు యిలా చెప్పారు, "చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము ... నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను" (3:2, 3). లవొదికయ సంఘానికి ఆయన యిలా సలహా యిచ్చారు: "... నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను ... నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను" (3:18). రెండు రకాల సవాలుతో కూడిన ప్రభువువారి సందేశం తేటగా ఉంది: ఆయన రాక కొరకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండు![30]

## శిక్ష నిమిత్తము దేవుని నిందించుట (16:17-21)

తాము గెలువలేని చోటుకి (హార్‌మెగిద్దోనుకు) దుష్టశక్తులు బలవంత పెట్టబడిన ప్రకటన అనంతరం, ఏడవ దూత తన పాత్రను కుమ్మరించే సమయం ఏతెంచింది: "ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద కుమ్మరించాడు" (17ఎ వ.). (పేజీ 143 చూడు.)

ఈ పాత్ర "వాయుమండలం మీద" కుమ్మరించడంలోని ప్రాముఖ్యతను రచయితలు చూస్తారు. మనం పీల్చుకునే గాలి యొక్క ప్రాముఖ్యతను కొందరు సూచించారు: నీరు రక్తంగా మారినప్పుడు (రెండు, మూడు పాత్రలు) అది చెడ్డదిగా ఉంది, ఎందుకంటే నరుడు నీళ్లులేకుండ కొన్ని రోజులు మాత్రమే జీవించగలడు. మరోవైపు గాలిలేకుండ నరుడు కొన్ని (కొద్ది) నిమిషాలు మాత్రమే జీవించగలడు. "వాయుమండల సంబంధమైన అధిపతి" (ఎఫెసీయులకు 2:2) అని పిలువబడిన అపవాదిపై అది నేరైన దాడియని అందుకు "వాయువు" గురి పెట్టబడిందని యితరులు నమ్ముతారు. ఆ పదం ఏలాటి ప్రాముఖ్యత కలిగియుండకపోవచ్చు: వాతావరణం అని మనం పిలిచేదానిలోనికి పాత్ర ఖాళీచేయబడింది. "ఈ విధంగా క్షేమంకొరకు ఏ మూల, సందు ఎక్కడా విడువబడలేదు, దేవుని ఉగ్రత మనుష్యులమీద తేలాడజేయబడింది."[31]

అది సంభవించినప్పుడు, " 'సమాప్తమైనదని' చెప్పుచున్న యొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న సింహాసనమునుండి[32] వచ్చెను" (17బి వ.). 1వ వచనంవలెనే యిది దేవుని[33] స్వరమైయుండవచ్చు. లోపములేని క్రియావాచకంలో "సమాప్తమైనది" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదమై ఉంది: పూరింపబడిన కార్యాన్ని ఆ పదం సూచిస్తుంది.[34] తాను చేయ తలపెట్టినదానిని దేవుడు ముగించాడు. ప్రకటనలో యింకా ఆరు అధ్యాయాలు మిగిలి ఉన్నాయి. కాని 16వ అధ్యాయపు చివరి వచనాన్ని ప్రాథమికంగా విస్తరింప జేయడమే మిగిలిన గ్రంథం చేసే పనియైయుంది.

దైవికమైన ప్రకటన వెంట, దైవికమైన శక్తి ప్రదర్శింపబడింది.[35] "అప్పుడు మెరుపులును, ధ్వనులును, ఉరుములును పుట్టెను, పెద్ద భూకంపము కలిగెను. మనుష్యులు భూమిమీద పుట్టినది మొదలుకొని అట్టి మహా భూకంపము కలుగలేదు, అది అంత గొప్పది"[36] (18 వ.).

(తరువాత అధ్యాయంలో రోమా పురిగా గుర్తింపబడిన మహా బబులోను ఈ భూకంప దాడికి గురిచేయబడిన ప్రత్యేక టార్గెట్;[37] 17:9, 18 చూడు.)14:18లో బబులోను పతనం ప్రకటింపబడింది; ఇక్కడ ఆ పతనం యొక్క క్లుప్త వర్ణన ఈ మాటల ఆరంభంతో యివ్వబడింది, "ప్రసిద్ధమైన మహా పట్టణము మూడు భాగములాయెను" (19ఎ వ.). "మూడు" అనేది దైవికమైన అంకె "మూడు భాగములాయెను" అనేది దైవికమైన తీర్పును సూచిస్తుంది.[38]

రోము పతనం యితరులపై ప్రభావం కనుపరచకుండ ఉండదు. రోము పట్టణం లోకానికే యజమానురాలు; అనేకమంది భవిష్యత్తు దాని భవిష్యత్తుతో ముడివేయబడింది. ఈలాగున, బబులోను నాశనం చేయబడినప్పుడు, "అన్యజనుల పట్టణములు కూలిపోయెను" (19బి వ.).

దేవుని ఉగ్రత పోయబడడానికి త్రోవచూపిందేది? బబులోనును దానితో వంతపలికేవారును దేవుని గుర్తించి ఆయనను మహిమపరచడానికి నిరాకరించారు. అందునుబట్టి, "తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని[39] సముఖమందు జ్ఞాపకము చేసిరి" (19సి వ.). Leon Morris యిలా రాశాడు,

> తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్ర అని తర్జుమా చేయబడినంతగా నొక్కి చెప్పిన ఉక్తి గ్రంథంలో వేరెక్కడా కన్పించదు.[40] సర్వ పరిశుద్ధుడును సర్వశక్తుడునగు దేవుని యొద్దనుండి నీవు భావించగల సంపూర్ణ హృదయపు ద్వేషాన్ని బబులోను పొందుతుందనడానికి యోహాను ఏ సందేహానికి మనకు చోటియ్యలేదు.[41]

దేవుని శక్తిని తెలిపే మరొక ఉక్తి మనకు 20వ వచనంలో ఉంది: "ప్రతి ద్వీపము పారిపోయెను, పర్వతములు కనబడకపోయెను" (6:14 చూడు).

18, 20 వచనాల్లోని సింబాలిజాన్ని పోలినది 21వ వచనంలో ఉంది. అయితే గతంలో ప్రకటనయందు కన్పించని అలంకారం – ఐగుప్తులోని ఏడవ తెగులును గుర్తుకు తెచ్చే (నిర్గమకాండము 9:18–35) అలంకారాన్ని ఉపయోగించింది: "అయిదేసి[42] మణుగుల బరువుగల పెద్దవడగండ్లు ఆకాశమునుండి మనుష్యులమీదపడెను" (21ఎ వ.). (గాల్ఫ్ బాలు సైజు వడగండ్లును, బేస్‌బాల్ సైజంత వడగండ్లును నేను చూచాను కాని) వంద పౌన్‌డ్ల బరువుండే వడగండ్లను లోకం ఎన్నడూ అనుభవించియుండదు. (వంద పౌన్‌డ్ల మంచు గడ్డలు అమ్మడం మనం ఎరిగియుంటాం. ఆలాటి ఒక పెద్ద గడ్డ నా తలమీద పడడం నేను కోరుకోను!)

"తన ప్రజల శత్రువులను దేవుడు మాటిమాటికి [పాత నిబంధనలో] వడగండ్లతో శిక్షించాడు. దేవుని తీర్పులో వడగండ్లు అంగీకరింపబడు భాగమైయుంది."[43] భవిష్యత్తులో ఎప్పుడో ఆకాశంనుండి అక్షరార్థంగా 100 పౌన్‌డ్ల వడగండ్లను 21వ వచనం ప్రవచించ లేదని గ్రహించు. పాపము దేవుని బహుగా దుఃఖపెట్టుతుందనడానికి యిది ఉదాహరణయై ఉంది!

మరల, వాటిచేత బాధింపబడేవారి ప్రతిస్పందన కన్పిస్తుంది: "ఆ వడగండ్ల దెబ్బ మిక్కిలి గొప్పదైనందున మనుష్యులు ఆ దెబ్బలను బట్టి దేవుని దూషించిరి" (21బి వ.). వారు బాధను తమ నెత్తిమీదికి తెచ్చుకున్నారు (కీర్తన 7:16), అయినా వారు దేవునే నిందించారు!

## ముగింపు

16వ అధ్యాయంనుండి మనం ఏమి నేర్చుకొనకపోయినా, మన సమస్యలకు దేవుని దూషించకూడదని నేర్చుకోవాలి. మన సమస్యల్లో కొన్ని పాపభూయిష్టమైన లోకంలో జీవించడంవలన వస్తాయి (ఆదికాండము 3:17–19). పాప భరితులైన ప్రజలతో కలిసియున్న ఫలితంగా వస్తాయి (రోమా 14:7). వ్యక్తిగతమైన చెడ్డ తీర్మానాలవలన

కలిగే ఫలితాలైయుండవచ్చు (గలతీయులకు 6:7). బాధలు మన జీవితాలను ఏ విధంగా నింపినా, బుద్ధిహీనంగా దేవుని మీద ఆ నేరం వేయకూడదు (యోబు 1:22; KJV చూడు). "దేవుడు నిన్ను బాధించుతున్నట్టు బాధింపబడుతున్న ఎవడూ అనకూడదు."[44] అయితే, మన కష్టాలలోగుండా దేవునియందు నమ్మికయుంచుదాం, వాటినుండి నేర్చుకుందాం.

అన్నిటికిపైగా, మారుమనస్సు పొంద నిరాకరించినవారివలె మనం ఉండకూడదు. మన జీవితాలను పరీక్షించుకొంటూ (2 కొరింథీయులకు 13:5) మన హృదయాలను సున్నితంగా ఉంచుకుందాం. అక్కడ పాపమున్నట్టు మనం కనుగొన్నప్పుడు, మారుమనస్సు పొంది దేవునివైపుకు తిరుగుదాం (2:5, 16, 22; 3:3, 19; 9:20, 21ని కూడ చూడు). ఈ విధంగా మనం మెలకువగా ఉంటాం. ఈ విధంగా మనం ప్రభువు రాకడకు సిద్ధంగా ఉంటాం (16:15).

"ప్రభువా, రమ్ము" అని నీవు ఉత్సాహంగా అనలేకపోయినట్టయితే (22:20బి), నీవు ఏమి చేయవలసియున్నదో[45] – నీ హృదయం కఠినపరచబడక ముందే దాన్ని చేయి. George Sweeting యిలా రాశాడు,

> కొన్ని సంవత్సరాల క్రిందట మా కుటుంబం నయాగరా జలపాతాన్ని సందర్శించింది. అది వసంతకాలం, మంచు నదిలో గుండా కొట్టుకొనిపోతుంది. జలపాతంవైపుకు పెద్ద మంచు గడ్డలు కొట్టుకొనిపోవడం చూస్తుండగా, చేపల కళేబరాలు ఆ మంచు గడ్డల్లో ఉన్నట్టు నేను చూడగలిగాను. ఆ చేపలను తింటూ సముద్రపు కాకివంటి పక్షులు పోతూ ఉండేయి. జలపాతం అంచుకి అవి చేరేసరికి, వాటి రెక్కలు లేచాయి, అవి జలపాతంనుండి తప్పించుకునేవి.
>
> ఆలస్యం చేసిన సముద్రపు కాకివంటి పక్షిని గమనించాను. ... చేప యొక్క కళేబరంలో అది మునిగిపోయింది, అది జలపాతం అంచుకు రాగా, బలీయమైన దాని రెక్కలు విప్పుకున్నాయి. ఆ పక్షి రెక్కలు ఆడించింది ఆడించింది నీళ్లలోనుండి మంచును తొలిగించుకుంది. ... అయితే అది ఎంతగా ఆలస్యం చేసిందంటే, దాని గోళ్లు మంచులో ఘనీభవించిపోయాయి. ఆ మంచు గడ్డ బరువు చాల అధికమయ్యింది ఆ పక్షి అగాధంలోనికి దుమికింది.[46]

బహు ఆలస్యమయింది అని అనేవరకు దేవునికి లోబడడానికి వేచియుండకు!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి మరు పేర్లు యిక్కడ యివ్వబడ్డాయి: "దేవుడు కోపంతో చూచినప్పుడు," "దేవుడు వెక్కిరింపబడడు," "దేవుని దీర్ఘ జ్ఞాపకం," "ఆకాశంనుండి భయోత్పాతం."

## సూచనలు

[1]W. B. West, Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 108. [2]నామవాచక రూపం సంయుక్త గ్రీకు పదం "speech" అనే పదంతో "injure" అనేది కలిసిపోతుంది. [3]మనలను వేదించే ప్రతి బాధకు నిరంతరం వ్యక్తిగతమైన పరిస్థితులే కారణం కావలసిన అవసరం లేదని నేను అర్థం చేసికొంటాను. ఏమైనా, వాస్తవమేమంటే, మనం ఏదుర్కొనే బాధలకు మనం ఎలా స్పందిస్తాం అనేదానికి మనం బాధ్యులమైయుంటాం. మరియు ఆ బాధ మన మెడకు కట్టబడిన తిరుగటి రాయియా లేక శ్రేష్ఠమైనదాన్ని ఎక్కడానికి మెట్టుగా మారిన రాయియా అనేదానికి మనం బాధ్యులమైయుంటాం. "అయ్యో నాకు శ్రమ!" అనే జనుల కేక క్షేమాభివృద్ధిని కలిగించదు. దేవునియందు తమ విశ్వాసాన్ని నిలుపుకున్నవాడు, "ఆయన సమస్తాన్ని మేలుకొరకు సమకూర్చి జరిగిస్తారని ఎరిగి యుంటాడు" (రోమా 8:28). సవాళ్లు ఎలాటివైనా, "నన్ను బలపరచువాని ద్వారా సమస్తాన్ని చేయగలనని" నమ్మకమైన క్రైస్తవుడు చెప్పగలడు (ఫిలిప్పీయులకు 4:13). [4]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Interva rsity Press, 1975), 147. [5]KJVలో "seat" అని ఉంది, అయితే యిక్కడ గ్రీకు పదం *thronos*. [6]"పాపం యొక్క స్వనాశన స్వభావం" అనే పాఠమును ప్రకటన, 3వ పుస్తకంలో చూడు. [7]బూరలకు, పాత్రలకు దగ్గర సంబంధం ఉన్నందున, యిక్కడ విషయం ఏమైయుండవచ్చునంటే, రోమా సామ్రాజ్యంలోని నైతిక పతనం దానిపై దిగివచ్చిన నైతిక ఆత్మసంబంధమైన అంధకారానికి ప్రధాన కారణం కావచ్చు. కడకు, సామ్రాజ్య పతనానికి అది దారితీసింది. రోమా సామ్రాజ్య పతనానికి దోహదమైన మూడు కారణాలు: ప్రకృతి వైపరీత్యాలు, అంతరంగ క్షీణత, వెలుపటి సైనిక దాడి. [8]ఐగుప్తులోని చీకటి ఇశ్రాయేలీయులను బాధించలేదు (నిర్గమకాండము 10:23). అలాగే, ప్రకటన 16లోని ఏడు తెగుళ్లనుండి క్రైస్తవులు తప్పింపబడ్డారు (2వ వచనం చూడు). [9]సంపూర్ణ కటిక చీకటి ఉదాహరణలు, అది ఎంత యిబ్బందిగా ఉంటుందో చెప్పు. నా ఉదాహరణలు Carlsbad Caverns రెండు ప్రయాణాలనుండి వచ్చాయి. [10]సంపూర్ణ కటిక చీకటి రోమా సామ్రాజ్యానికి ఎలా ఉండిందో గ్రహించడానికి U.S.లో *కరెంటు తటాలున పోతే ఎలా ఉంటుందో ఊహించు.*

[11]యోహాను 8:12; 12:46; రోమా 2:19; 13:12; 1 కొరింథీయులకు 4:5; 2 కొరింథీయులకు 6:14; ఎఫెసీయులకు 5:8, 11; 6:12; 1 థెస్సలొనీకయులకు 5:5; 1 యోహాను 1:6; 2:11లను చూడు. [12]"కరచుకొను" అనేది, "కొరుకు, నమలు, తిను" అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. [13]మొదటి పాత్ర కుమ్మరింపబడినప్పుడు ఏర్పడిన "పుండ్లవలన" పలువిధ "వేదనలు" (నొప్పులు) కలిగినప్పటికీ, ఒక్కటే వేరుచేయబడింది. రెండు, మూడు, నాలుగు పాత్రలనుండి కూడ వారికి వేదన కలుగవచ్చు. మృగానికి, అబద్ధ ప్రవక్త జతగానున్న సంగతి గమనించు, శక్తులన్నిటితో (అద్భుత శక్తి ఉన్నట్టు వారు చెప్పుకున్న) కూడ వారి పుండ్లు మాన్పుకోలేకపోయారు. [14]"ఎర్ర సముద్రంవలె [నిర్గమకాండము 14:21], యొర్దాను [యెహోషువ 3:16, 17], ప్రవచనంలో పలుమార్లు జరిగినట్టు [యెషయా 11:15; యిర్మీయా 51:36; జెకర్యా 10:11] పాత నిబంధనలోని దేవుని మహా కార్యములు తరచుగా నీళ్లను ఎండిపోజేయడంతో సంబంధం కలిగియున్నాయి" (Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987], 191). కోరెషు బబులోనును పట్టుకున్నప్పుడు, యూఫ్రటీసు నది నీటిని మరో దారికి మరల్చి పట్టణంలోనికి వెళ్లే నదీ శాఖను ఆరిపోయేలా చేశాడని చాలమంది రచయితలు అంటారు. ఆ విధంగా పట్టణం వశపరచబడింది. ఈ సంఘటనను16:12 సూచించినా లేకున్నా, యూఫ్రటీసును ఎండిపోజేయడమనేది ఉద్రేకం కలిగించే ఉదాహరణయైయుంది. [15]"ముందుగా నరకపు రుచి" అనే పాఠం ప్రకటన, 3వ పుస్తకంలో దాన్ని రివ్యూ చేయి. [16]యూఫ్రటీసు అనేది యూదులకును, వారి శత్రువులకును మధ్య నిలిచిన సహజ అడ్డు అని కూడ మనం గమనించాం. [17]"తూర్పునున్న రాజులు" అనే ప్రయోగం ప్రకటనలో వేరెక్కడా కన్పించదు యిక్కడ కూడ పరిశుద్ధాత్మ ఆ ప్రయోగాన్ని వివరించదు. సందర్భంలో, "యూఫ్రటీసుకు తూర్పుననున్న శత్రువులని" దాని అర్థంలా కన్పిస్తుంది. ప్రకటన వ్రాయబడుతున్న కాలంలో, యూఫ్రటీసు రోమా సామ్రాజ్యానికి తూర్పు సరిహద్దుగా ఉంది; దాన్ని దాటి వారు తమ అధికారాన్ని విస్తరింప చేయలేదు. [18]ఆరవ బూరను మనం చదివినప్పుడు, యితరులపై పాప ప్రభావము అనేదాన్ని ప్రత్యేకించి నొక్కి చెప్పాం. అలాటి వర్తింపే యిక్కడ కూడా చేయవచ్చు. ఆటంకాలు తొలిగించబడినప్పుడు, పాపి ఒక్కడు మాత్రమే బాధింపబడలేదు, కాని వానిచుట్టునున్న ప్రతి ఒక్కరు బాధింపబడ్డారు. [19]"అబద్ధ ప్రవక్త" అని వ్యక్తపరచబడింది యిక్కడ యిదే తొలిసారి; కాని 13:11–17ను మనం చదివినప్పుడు, గ్రంథంలో మిగిలిన భాగంలో రెండవ మృగము (భూ మృగము) "అబద్ధ ప్రవక్త" అని పిలువబడినట్టు

గమనించాం. ప్రత్యేకించి 19:20ని చూడు. [20]అపరిశుద్ధమైన ముగ్గురి "నోళ్లలోనుండి" మూడు అపవిత్రమైన "ఆత్మలు" అనేది మాటల ఆట అని కొందరు వ్యాఖ్యానకర్తలు నమ్ముతారు: "ఆత్మ" అనేదానికి గ్రీకు పదం "ఊపిరి" అనే అర్థం కూడ ఉంది. ఆ విధంగా, మూడు కప్పలు లోకంలోనికి అపవాది పంపే భక్తిహీనమైన తప్పు మాటలకు సింబల్‌గా ఉన్నట్టు వారు నమ్ముతారు. సాతాను తన అనుచరులను పోగు చేసికొనేది ప్రధానంగా అబద్ధపు మాటలతోనే అనేది సత్యం.

[21]James D. Strauss, *The Seer, the Saviour, and the Saved,* Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1963), 225. [22]ప్రకటన 2వ పుస్తకంలో కన్పించే "ఉరుముతున్న డెక్కల ధ్వనులు" అనే పాఠంలో ఆర్మగెద్దోనుపై నోట్సు చూడు. [23]సందర్భంలో, "దేవుని మహా దినము" అనేది తీర్పు చివరి దినాన్ని సూచింపకపోవచ్చు – ప్రభువు యొక్క "రాక" అనేది ప్రభువు రెండవ రాకడను సూచించకపోవచ్చు, కాని రోముపై తీర్పును సూచిస్తుంది. ఏదియెలాగున్నా, ముందుగా ప్రస్తావించినట్టే, తాత్కాలికమైన "రాకలు," కాలాంతమందు ప్రభువు వచ్చే సమయానికి అవి మన మనస్సులను సిద్ధం చేస్తాయి. [24]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 84. [25]"దొంగవలె" అనే మాటలు ప్రభువు రాకడ ఎదురు చూడబడకుండగనే వస్తున్నట్టు సూచిస్తాయి. [26]ఆదిమ గ్రీకులో "మెలకువగానుండి," "కాపాడుకొను" అను మాటలు వర్తమాన కాలంలో ఉండి కొనసాగే కార్యాన్ని సూచిస్తాయి. ప్రభువు రాకడకు మనం సిద్ధంగా ఉండగోరితే, మనం జాగ్రత్తగా ఉంటునే ఉండాలి. [27]ప్రకటన గ్రంథంలో యిది మూడవ ధన్యత. 1:3పై నోట్సును ప్రకటన, 1లో చూడు. [28]లేఖనాలు దైవప్రేరేపితాలు (మాటలుగా) అని నమ్మని లిబరల్ వ్యాఖ్యానకర్తలను నేను సూచించాను. [29]ఆయన రాకడ యొక్క ప్రతిపాదనలో ప్రభువైన యేసు విజయం గుప్తమైయుంది (15 వ.). [30]15వ వచనం ఎంతో ప్రత్యేకమయ్యింది గనుక నీవు ఎక్కువ సమయాన్ని దానిమీద గడపవచ్చు. 15వ వచనాన్ని నేను త్వరగా దాటిపోయాను. నేను చేస్తున్న ప్రధానమైన పాయింటుకు యిది ముఖ్యం కాదు గనుక. సిద్ధపడియుండడానికి సంబంధించి, బైబిలు ఉపదేశం కొరకు పదిమంది కన్యకల ఉపమానాన్ని చూడు (మత్తయి 25:1–13).

[31]H. L. Ellison, *1 Peter-Revelation,* Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 76. [32]"దేవాలయపు సింహాసనమునుండి" అనే ప్రయోగంనుండి, పరలోకం లోకంలోని "దేవాలయం" దేవుని "సింహాసనపు గది" ఒకటేయని యిది మనకు తెలుపుతోంది. మృగం యొక్క సింహాసనం పనిచేయలేనిదిగా చేయబడింది (16:10), కాని దేవుని సింహాసనం బలీయంగా పనిచేస్తుంది. [33]ఒకటవ వచనంమీద కామెంట్స్ చదువు. [34]"Perfect tense" అంటే, క్రియ యొక్క కార్యము "సంపూర్ణం చేయబడినట్టు" సూచిస్తుంది. [35]4:5; 8:5; 11:19 చూడు. 6:12 కూడా చూడు. [36]"భూకంపములన్నిటికి తల్లి" అని నీవు అనవచ్చు. Homer Hailey యిలా కామెంట్ చేశాడు: "రోమా సామ్రాజ్యంకంటె పెద్దదైన పరిధి లేదు … అంతకంటె ఎక్కువైన భూకంపం ఎన్నడూ కలుగకపోవచ్చు" (*Revelation: An Introduction and Commentary* [Grand Rapids, Mich.: Baker Book House, 1979], 338). [37]కొందరు బబులోనును యెరూషలేముగా గుర్తించి చిత్రింపబడిన నాశనం క్రీ.శ. 70 నాశనాన్ని సూచిస్తారు. (యెరూషలేము నాశనం తరువాత) ప్రకటన మొదటి శతాబ్దపు తరువాత భాగంలో వ్రాయబడిందని, బబులోను రోముకు సింబాలిక్‌గా ఉందని అనడానికి ముందుగానే కారణాలను యిచ్చాం. పాప ఫలితాలను ఏ పట్టణమే, దేశమే, వ్యక్తియే తప్పించుకొనే అవకాశం లేదని ఈ లేఖన భాగం ఎటు చూచినా చెప్తోంది. [38]సంపూర్ణ నాశనాన్ని ఈ ప్రయోగం సూచింపవచ్చు. [39]ఈ సంచికలో, "దేవుడు జ్ఞాపకం చేసికొనినప్పుడు" అనే పాఠానికి పరిచయాన్ని చూడు. [40]NIV తర్జుమా చూడు.

[41]Morris, 195. [42]ఆది భాషలో "a talent in size" అని ఉంది (KJV చూడు). Talents యొక్క బరువు మారుతుంది గనుక దర్శనంలోని "వడగండ్లు" బరువెంతో నిక్కచ్చిగా కనుక్కోలేం. అంచనాలు 60నుండి 125 పౌన్డ్ల బరువు అంచనా వేయబడింది. "వంద పౌన్డ్లనేది" … అంచనా. [43]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 304-5. [44]యాకోబు 1:13; Eugene H. Peterson, *The Message: New Testament With Psalms and Proverbs* (Colorado Springs, Colo.: NavPress Publishing Group, 1995), 566. [45]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, ప్రభువుకు ఎలా లోబడాలో నీ శ్రోతలకు తెలుపు. దేవుడు వారిని దీవించునట్లు "దేవుని సమీపించడానికి" నీ శ్రోతలను నీవు ప్రోత్సహించవచ్చు (యాకోబు 4:8). క్రీస్తులోనికి బాప్తిస్మం పొందనివారు అలా చేయనవసరం ఉంటుంది (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు

2:36–38; గలతీయులకు 3:26, 27). నులివెచ్చగా మారిన క్రైస్తవులు ప్రభువునకు ఆయన సంఘానికి పునరుద్ధరింపబడవలసియుంటుంది (అపొస్తలుల కార్యములు 8:22; గలతీయులకు 6:1; యాకోబు 5:16). [46]Quoted in Craig Brian Larson, ed., *Illustrations for Preaching and Teaching From* Leadership Journal (Grand Rapids, Mich.: Baker Books, 1993), 180.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "దూషణ" అనే మాటకు అర్థమేమి? దేవుని, ఆయన పనిని జనులు "దూషించే" కొన్ని మార్గాలేవి?
2. తమ మీదికి తెచ్చుకున్న సమస్యలకు ప్రజలు కొన్నిసార్లు యితరులను నిందిస్తారా? కొందరైతే దేవుని సయితం నిందిస్తారా?
3. అయిదవ పాత్ర పోయబడినప్పుడు ఏమి సంభవించింది?
4. ప్రజల హృదయాలకును, మనస్సులకును నేడు పాపం ఏలాటి "అంధకారాన్ని" కలుగజేస్తుంది?
5. ఆరవ పాత్ర పోయబడినప్పుడు ఏమి సంభవించింది?
6. మూడు కప్పలు సైన్యాన్ని సమకూర్చడానికి సంబంధించి, దేవునికి విరోధంగా వారు గెలువలేరనడానికి ఏ సూచనలు యివ్వబడ్డాయి?
7. క్రీస్తు రాకడకు సిద్ధంగా ఉండడానికి, మెలకువగా ఉండి, మన వస్త్రాలను "కాపాడుకోవాలని" 15వ వచనం అంటుంది. దీని అర్థం ఏమని నీవు తలంచుతావ్?
8. ఏడవ పాత్ర పోయబడినప్పుడు ఏమి జరిగింది?
9. 18నుండి 21 వచనాలవరకు ప్రకటనలో ముందుగా మనకున్న దేవుని శక్తి యొక్క ఏ ప్రత్యక్షతలు మనం కలిగియున్నాం? ఏ ప్రత్యక్షతలు క్రొత్తవి?
10. భూకంపంతో ఏది గురి చూడబడింది? ఇది ఏ పట్టణమైయుండవచ్చునని పాఠం అంటుంది?
11. రోమా పతనానికి దారితీసిన మూడు విషయాలేవి? ఏడు ఉగ్రత పాత్రలచే యివి ఎలా ఉదహరింపబడ్డాయి?
12. మన జీవితంలోని బాధలకు దేవుని దూషించాలా? లేక దేవునివైపు తిరగాలా?



అయిదవ పాత్ర (16:10)



**ఆరవ పాత్ర (16:12)**



ఏడవ పాత్ర (16:17–21)